RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 100 | శుక్రవారం 14 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



జమ్మూ కశ్మీర్‌లో గంటల

## వ్యవధిలో మళ్లీ భూ ప్రకంపనలు

జమ్మూ కశ్మీర్ లడఖ్‌లోని లేహ్‌లో మళ్లీ భూ ప్రకంపనలు వచ్చాయి. గురువారం ఉదయం 9.54 గంటలకు భూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 4.3గా నమోదయింది. భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ (ఎన్‌సీఎస్) వివరించింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని వెల్లడించింది.

2



ఝార్ఖండ్ పేపర్ లీక్‌పై

## విద్యార్థుల నిరసనలు.. 600 మందిపై కేసు

ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసన కార్యక్రమానికి సంబంధించి పోలీసులు తాజాగా 600 మందిపై కేసు నమోదు చేశారు. కేసు ఎదుర్కొంటున్న వారిలో 500 మంది గుర్తు తెలియని విద్యార్థులు కూడా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో పేపర్ లీక్స్ ఉదంతాలకు నిరసనగా విద్యార్థులు నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే. నిరసన కార్యక్రమాలు ప్రస్తుతం 20వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉద్రిక్తత పరిస్థితులు కనిపించాయి.

2



2

మీరు చేయలేకపోతే మేమే

## చేస్తాం.. లేబుల్స్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు హెచ్చరిక..

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.



# సభలో తొలిసారి వందేమాతరం

# ఆరు చరణాల ఆలాపన...

2లో

జాతీయ గీతంతో సమానమైన చట్టపరమైన హోదా

ఉభయ సభలు నిరవధికంగా వాయిదా

ముగిసిన వర్షాకాల సమావేశాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా గురువారం లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. ఈ రోజు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత సభ్యులంతా కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సమావేశానికి ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్‌తోపాటు సభ్యులంతా హాజరయ్యారు. జాతీయ గీతంలోని ఆరు చరణాలను పూర్తిగా ఆలపించిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో వర్షాకాల సమావేశాలు ముగిసినట్లు అయింది. వందేమాతరం గీతాన్ని చట్టపరంగా రక్షణ కల్పించే శాసనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేసిన కొన్ని రోజులకే లోక్‌సభలో ఈ పరిణామం చోటు చేసుకుంది.

యూనిటీ మాల్ ఒప్పందంపై

## విచారణ జరగాలి



2

తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు.



2

## ఖర్గే ర్యాలీ తరువాత మైదానంలో 'శుద్ధి'.. మండిపడ్డ కాంగ్రెస్ ప్రెసిడెంట్

అభివృద్ధి కోసమే సీఎంకు

## మద్దతిచ్చా..



2

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అభివృద్ధి నిధులకు సంబంధించి తనకు న్యాయం జరగలేదంటూ కామెంట్స్ చేశారు. దానికి కొనసాగింపుగా ఈరోజు(గురువారం) కూడా వర్ని మండలం జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... మరోసారి హాట్ కామెంట్స్ చేశారు.

## ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలు: సీఈవో సుదర్శన్ రెడ్డి



2

## జగన్ హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఎందుకు ప్రశ్నించలేదు: యెన్నం శ్రీనివాస్ రెడ్డి



2

# సభలో తొలిసారి వందేమాతరం ఆరు చరణాల ఆలాపన...

### జాతీయ గీతంతో సమానమైన చట్టపరమైన హోదా
### ఉభయ సభలు నిరవధికంగా వాయిదా
### ముగిసిన వర్షాకాల సమావేశాలు

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా గురువారం లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. ఈ రోజు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత సభ్యులంతా కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సమావేశానికి ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్‌తోపాటు సభ్యులంతా హాజరయ్యారు. జాతీయ గీతంలోని ఆరు చరణాలను పూర్తిగా ఆలపించిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో వర్షాకాల సమావేశాలు ముగిసినట్లు అయింది. వందేమాతరం గీతాన్ని చట్టపరంగా రక్షణ కల్పించే శాసనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేసిన కొన్ని రోజులకే లోక్‌సభలో ఈ పరిణామం చోటు చేసుకుంది. జాతీయ గీతాన్ని ఆలపించడాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా నిరోధించడం శిక్షార్హమైన నేరమని ఈ చట్టం స్పష్టం చేస్తోంది.



తద్వారా దీనికి జాతీయ గీతంతో సమానమైన చట్టపరమైన హోదా లభించినట్లు అయింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాకావిష్కరణ, గవర్నర్ల ప్రసంగం వంటి సందర్భాల్లో వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలని జనవరి 28వ తేదీన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో సుస్పష్టం చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీన ప్రారంభమై.. ఆగస్టు 13వ తేదీతో ముగిశాయి. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్రం విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోపాటు విద్య వ్యవస్థలో సంస్కరణలను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళన బాట పట్టింది. జులై 20వ తేదీన వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆ రోజు చలో పార్లమెంట్ యాత్రకు సీజేపీ పిలుపునిచ్చింది. ఈ యాత్రకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. అలాగే భారీగా పోలీసులను మోహరించారు. ఈ యాత్రను సీజేపీ చేపట్టింది. ఈ యాత్రలో భారీగా యువత పాల్గొంది. వారిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం చోటు చేసుకున్న వరుస పరిణామాల నేపథ్యంలో కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అదే విధంగా పార్లమెంట్‌లో యాంటీ పేపర్ లీక్ బిల్లుతోపాటు పలు బిల్లులు ఆమోదం పొందాయి. అయితే ఢిల్లీలో యువతపై జరిగిన లాఠీ ఛార్జ్‌కు ఎవరు ఆదేశాలు ఇచ్చారో సభలో ప్రకటన చేయాలంటూ కేంద్రాన్ని ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో సభలో దాదాపుగా వాయిదాల పర్వం కొనసాగింది. చివరకు ఈ రోజు ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

## జమ్మూ కశ్మీర్‌లో గంటల వ్యవధిలో మళ్లీ భూ ప్రకంపనలు

శ్రీనగర్, అన్వేషనేత్రం ప్రతినిధి

జమ్మూ కశ్మీర్ లడఖ్‌లోని లేహ్‌లో మళ్లీ భూ ప్రకంపనలు వచ్చాయి. గురువారం ఉదయం 9.54 గంటలకు భూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 4.3గా నమోదయింది. భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ (ఎన్‌సీఎస్) వివరించింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని వెల్లడించింది. అయితే గురువారం ఉదయం 6 గంటలకు భూప్రకంపనలు వచ్చాయని తెలిపింది. దీని తీవ్రత 5.5గా నమోదు అయిందని పేర్కొంది. కేవలం నాలుగు గంటల వ్యవధిలో ఈ భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. లడఖ్ తరచూ భూకంపాలు సంభవించే ప్రాంతంగా ఉన్న సంగతి తెలిసిందే.

## ఝార్ఖండ్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు.. 600 మందిపై కేసు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసన కార్యక్రమానికి సంబంధించి పోలీసులు తాజాగా 600 మందిపై కేసు నమోదు చేశారు. కేసు ఎదుర్కొంటున్న వారిలో 500 మంది గుర్తు తెలియని విద్యార్థులు కూడా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో పేపర్ లీక్స్ ఉదంతాలకు నిరసనగా విద్యార్థులు నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే. నిరసన కార్యక్రమాలు ప్రస్తుతం 20వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉద్రిక్తత పరిస్థితులు కనిపించాయి. విద్యార్థులను అదుపు చేసేందుకు పోలీసులు బ్యాటన్ చార్జ్ చేశారు. వాటర్ క్యానన్, భాష్పవాయువును ప్రయోగించారు. పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా మరుసటి రోజు బీజేపీ రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. పరీక్ష నిర్వహణ విషయంలో ప్రభుత్వం తమ డిమాండ్స్‌కు తలొగ్గే వరకూ నిరసనలు విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేస్తున్నారు. జేపీఎస్‌సీ-జేఎస్‌ఎస్‌సీ మంచ్ ఆధ్వర్యంలో రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. పరీక్ష నిర్వహణలో మరింత పారదర్శకత తీసుకురావాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. పేపర్ లీక్ ఆరోపణలు ఉన్న పలు పరీక్షలను రద్దు చేయాలని కోరుతున్నారు. సీబీఐ లేదా ఇతర రాష్ట్రాల మాజీ జడ్జిలతో స్వతంత్ర దర్యాప్తు నిర్వహించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, విద్యార్థుల డిమాండ్స్‌ను ప్రభుత్వం మరో వారంలోపు నెరవేర్చకపోతే తాను నిరాహార దీక్షకు దిగుతానని మాజీ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ బుధవారం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా 1200 యూనివర్సిటీల్లో తాము నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్టు ఏబీవీపీ కూడా తెలిపింది.

## మీరు చేయలేకపోతే మేమే చేస్తాం.. లేబుల్స్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు హెచ్చరిక..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఖీూూూ×) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్‌ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు ఆహార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఖర్గే ర్యాలీ తరువాత మైదానంలో 'శుద్ధి'.. మండిపడ్డ కాంగ్రెస్ ప్రెసిడెంట్

ఇంటర్నెట్ డెస్క్:

ఉత్తరాఖండ్ రామ్‌లీలా గ్రౌండ్‌లో తన ర్యాలీ తరువాత శుద్ధి కార్యక్రమం నిర్వహించడంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. భారత్‌లో దళితులకు స్థానం లేదని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేమెప్పటి నుంచో ఇదే విషయాన్ని చెబుతున్నాము. మతం పేరిట వారు ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తున్నారు. ఈ దేశంలో దళితులకు స్థానం లేదు. అక్కడ శుద్ధి పేరిట హోమం నిర్వహించాల్సిన అవసరం ఏముంది?' అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రామ్‌లీలా మైదాన్ ప్రజాసమావేశాల కోసం ఉద్దేశించిన వేదిక. అన్ని పార్టీలు అక్కడ సమావేశాలు నిర్వహిస్తాయి. అసలు వాళ్లు చేసింది హిందూ మత వ్యతిరేకం. రెండోది ఏంటంటే వాళ్లు వివిధ వర్గాల మధ్య వివాదాలు సృష్టించి దేశంలో చీలికలు తెస్తున్నారు' అని అన్నారు. పార్లమెంటులో కూడా కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఈ అంశాన్ని లేవనెత్తారు. తాను రామ్‌లీలా మైదానంలో ఏ పార్టీనీ విమర్శించకపోయినా బీజేపీ వాళ్లు ర్యాలీ తరువాత శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించారని ఆరోపించారు. ఈ ఘటనపై రాజ్యసభలో బీజేపీ ఎంపీ జేపీ నడ్డా మాట్లాడుతు ఈ కార్యక్రమం దురదృష్టకరమని అన్నారు. ఆ కార్యక్రమంలో తమ పార్టీ వారెవరూ పాల్గొనలేదని కూడా స్పష్టం చేశారు. ఘటనపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. శనివారం రాష్ట్రంలోని హల్ద్వానీ మైదానంలో విజయ్ శంఖనాద్ పేరిట నిర్వహించిన ర్యాలీలో ఖర్గే పాల్గొని ప్రసంగించారు. ఆ తరువాత రెండు రోజులకు ఆగస్టు 10న శ్రీరామ సేన అనే సంస్థ అక్కడ శుద్ధీకరణ హోమం నిర్వహించిందని జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది భారీ వివాదానికి దారి తీసింది.

## యూనిటీ మాల్ ఒప్పందంపై విచారణ జరగాలి: ఎంపీ రఘునందన్ రావు..

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు. యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా-ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. వీళ్లిద్దరూ అవినీతిలో అన్నదమ్ములంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలకు బీజేపీ విజ్ఞప్తి చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని ఎంపీ తేల్చి చెప్పారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కస్టోడియన్లుగా ఉండాలని, అంతేకానీ యజమానులుగా వ్యవహరించొద్దని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధి కోసమే సీఎంకు మద్దతిచ్చా.. పోచారం మరోసారి హాట్ కామెంట్స్

కామారెడ్డి,

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అభివృద్ధి నిధులకు సంబంధించి తనకు న్యాయం జరగలేదంటూ కామెంట్స్ చేశారు. దానికి కొనసాగింపుగా ఈరోజు(గురువారం) కూడా వర్ని మండలం జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఇటీవల తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయం దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. తనకు స్వార్థం ఉందంటూ బుద్ధిహీనులు ప్రచారం చేస్తున్నారని, స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. 'నా మాటల వెనుక రాజకీయం, రహస్యం లేదు. నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు. నాకు ఎలాంటి స్వార్థం లేదు. ప్రజల కోసమే నా జీవితం' అని స్పష్టం చేశారు. అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రికి మద్దతు ఇచ్చానని ఎమ్మెల్యే అన్నారు. అన్నం పెట్టిన వాళ్లను మరిచిపోతే పుట్టగతులుండవన్నారు. కేసీఆర్ చేశారు కాబట్టే.. చేశారని చెప్పానని.. రేవంత్ రెడ్డి ఇచ్చినవి కూడా చెబుతానని తెలిపారు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం తన నైజమని చెప్పుకొచ్చారు. పోరాటం చేస్తా తప్ప, తల వంచే రాజకీయం చేయనని స్పష్టం చేశారు. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎమ్మెల్యేకు ప్రభుత్వ సహకారం కావాలని.. ప్రభుత్వ సహకారం లేకుంటే ఏమి చేయలేమని పోచారం శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

## ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలు: సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలను సైబర్ మోసగాళ్లు పంపిస్తున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్ వివరాలు సరిపోలడం లేదంటూ ఫేక్ మెసేజ్‌లు వస్తున్నాయని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దరఖాస్తు తిరస్కరణ పేరుతో రూ.5లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వాట్సాప్ లింక్ ద్వారా దరఖాస్తు నింపాలని కోరుతున్నారని తెలిపారు. బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్, జ఼఻, ఘాఠీ ౢా×చీలను సైబర్ నేరగాళ్లు అడుగుతున్నారని సీఈవో తెలిపారు. ఇలాంటి మెసేజ్‌లు జుజ×, తెలంగాణ జజుూ కార్యాలయం నుంచి రావని స్పష్టం చేశారు. ఫేక్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. మోసపూరిత సందేశాలు వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

## జగన్ హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఎందుకు ప్రశ్నించలేదు: యెన్నెం శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని తెలంగాణ ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ( ప్రశ్నించారు. స్వలాభం కోసం, ఎంపీ సీట్ల కోసం తెలంగాణ నీటిని, ప్రజలను ఏపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వతంగా తెలంగాణకు కేసీఆర్ నష్టం చేశారని ఆగ్రహించారు. ఈరోజు (గురువారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఢిల్లీలో గద్దె ఎక్కడానికి చేసిన ప్రయత్నాలు అన్ని ఇన్ని కావని ప్రస్తావించారు. కేసీఆర్ రాయలసీమను రతనాల సీమ చేస్తాననే విషయాన్ని బీఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి మర్చిపోయినట్లుగా ఉన్నారని విమర్శించారు.

వారు రోజుకో కొత్త డ్రామాకు తెరదీస్తున్నారు..

జగదీశ్వర్ రెడ్డి రాజకీయాల కోసం రైతులను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసిన, ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్వర్ రెడ్డి రోజుకో కొత్త డ్రామాకు తెరదీస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఏపీకి అదనంగా తరలించుకొని పోయిన నీటి గురించి వైసీపీ నేతలే ప్రెస్‌మీట్లు పెట్టి మరి చెబుతున్నారని అన్నారు. గతంలో జగన్ రెడ్డి సీఎం హోదాలో అసెంబ్లీ వేదికగా శ్రీశైలం నుంచి తీసుకెళ్తున్న నీటిని ప్రస్తవించలేదా..? అని నిలదీశారు. కేసీఆర్ సహకారంతో ప్రాజెక్టులను పెంచుతున్నట్లు జగన్ అసెంబ్లీలో చెప్పారని అన్నారు.

కేసీఆర్ అసెంబ్లీకి రావాలి..

జగన్ అసెంబ్లీలో మాట్లాడినప్పుడు జగదీశ్ రెడ్డి ఎక్కడ ఉన్నారు? అని శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. ఎల్‌నినో ఎఫెక్ట్ ఉన్నా దేవుడి దయ వల్ల వర్షాలు పడుతున్నాయని చెప్పుకొచ్చారు. మళ్లీ బీఆర్ఎస్ నేతలు కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. కృష్ణాలో 500 టీఎంసీల నీటి కోసం కాంగ్రెస్ కొట్లాడుతోందని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బేసిన్‌లు లేవు, బేషజాలు లేవని చెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు చేసే విమర్శలకు తాము అసెంబ్లీలో చర్చిస్తామని.. కేసీఆర్ సభకు రావాలని యెన్నెం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.

# పేదల సంక్షేమం, ప్రభుత్వ నిర్ణయాలు, న్యాయ సమీక్ష --- ఒక విశ్లేషణ

పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి పథకానికి ప్రత్యేకంగా ఒక చట్టం అవసరమా అనే ప్రశ్నను కేవలం రాజకీయ కోణంలో కాకుండా రాజ్యాంగ, పరిపాలనా, ప్రజాస్వామ్య కోణాల్లో పరిశీలించాల్సిన అవసరం ఉంది.భారతదేశం ఒక సంక్షేమ రాజ్యంగా ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పనిచేయాల్సిన బాధ్యతను రాజ్యాంగం ప్రభుత్వాలపై ఉంచింది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఆహార భద్రత,




గృహ నిర్మాణం, రైతు సహాయం, మహిళా సంక్షేమం, సామాజిక భద్రత వంటి అనేక పథకాలను వివిధ విధాన నిర్ణయాలు, బడ్జెట్ కేటాయింపులు, ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా అమలు చేస్తున్నాయి.అయితేం తీసుకునే ప్రతి నిర్ణయం న్యాయ సమీక్షకు అతీతం కాదు. ఒక పథకం రాజ్యాంగానికి లేదా చట్టానికి విరుద్ధంగా ఉంటే, వివక్షకు దారితీస్తే, ఏకపక్షంగా ఉంటే న్యాయస్థానాలు పరిశీలించగలవు. అయితే ఒక విధానం రాజకీయంగా మంచిదా, మరొక విధానం కంటే మెరుగైనదా అనే విషయాన్ని నిర్ణయించడం సాధారణంగా న్యాయస్థానం పని కాదు. విధాన నిర్ణయానికి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వానికి కూడా ఒక పరిధి ఉంటుంది.

ఇక్కడ అసలు ప్రశ్న ఒకే న్యాయ ప్రమాణం అందరికీ వర్తిస్తుందా? అనేదే.

ఒక ప్రభుత్వం సంక్షేమ పథకం తీసుకొస్తే దాని ఆర్థిక భారం ఎంత, ప్రజా ధనం ఎలా వినియోగిస్తున్నారు, లబ్ధిదారుల ఎంపిక ఎలా జరుగుతోంది, నిజమైన అర్హులకు ప్రయోజనం చేరుతోందా అనే అంశాలను ప్రశ్నించడం సమంజసం. అవసరమైతే పథకాలను పరిశీలించి, అనర్హులను తొలగించి, అర్హులైన పేదలకు సంక్షేమ ప్రయోజనాలు అందించాలి.కానీ ఒక ప్రభుత్వం సంక్షేమ పథకం తీసుకొచ్చిందనే కారణంతో మాత్రమే దానిని అనుమానాస్పదంగా చూడటం కూడా సరైన ప్రజాస్వామ్య దృక్పథం కాదు. గతంలో కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఏ న్యాయ ప్రమాణాలు వర్తించాయో, అదే ప్రమాణాలు ప్రస్తుతం కూడా వర్తించాలి.ఇక్కడి నుంచి సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలు కూడా చర్చలోకి వస్తాయి.జనాభా ప్రాతిపదికన సామాజిక ప్రాతినిధ్యం ఎలా ఉండాలి? దామాషా నిష్పత్తి ఆధారంగా రిజర్వేషన్లను ఎలా నిర్ణయించాలి? ప్రతి సామాజిక వర్గంలోని అర్హులైన పేదలకు సంక్షేమ ప్రయోజనాలు ఎలా చేరాలి? చట్టసభల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం ఎలా కల్పించాలి? ఇవన్నీ సమగ్ర సామాజిక న్యాయ చర్చలో భాగం కావాలి.అయితే రిజర్వేషన్లు జనాభా నిష్పత్తికి యథాతథంగా సమానంగా ఉండాలి అనేది స్వయంచాలకంగా అమలయ్యే న్యాయ నియమం కాదు. రాజ్యాంగ నిబంధనలు, సామాజిక వెనుకబాటుతనం, ప్రాతినిధ్యం, చట్టపరమైన పరిమితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.న్యాయం అంటే ఒక వర్గానికి మాత్రమే వర్తించే ప్రమాణం కాదు. ప్రభుత్వాలు మారినా, రాజకీయ పార్టీలు మారినా, న్యాయ ప్రమాణం మాత్రం మారకూడదు.సంక్షేమం అర్హులకు చేరాలి. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయబద్ధమైన ప్రాతినిధ్యం ఉండాలి. రిజర్వేషన్లపై జనాభా, సామాజిక వెనుకబాటుతనం, అవకాశాల సమానత్వం ఆధారంగా సమగ్ర చర్చ జరగాలి. చట్టసభల్లో ప్రాతినిధ్యం కూడా ప్రజాస్వామ్య భాగస్వామ్యంలో భాగంగా ఉండాలి.ప్రభుత్వం విధానాలు రూపొందించాలి. శాసన వ్యవస్థ అవసరమైన చట్టాలు చేయాలి. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధతను పరిశీలించాలి. ఈ మూడు వ్యవస్థలు తమ తమ పరిధిలో పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య సమతుల్యత కొనసాగుతుంది.పేదల సంక్షేమం రాజకీయ ఆయుధంగా కాకుండా ప్రజా విధానంగా ఉండాలి.రిజర్వేషన్లు రాజకీయ లెక్కలుగా కాకుండా సామాజిక న్యాయ సాధనంగా ఉండాలి.

చట్టసభ ప్రాతినిధ్యం ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి ప్రతిబింబంగా ఉండాలి.

అప్పుడు మాత్రమే సంక్షేమం, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధత, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం పరస్పరం బలపరుచుకునే వ్యవస్థ ఏర్పడుతుంది.

--- గుడిపాటి సైదులు బాబు




# రైతుల పంటలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత.....

### రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ నుండి కూడా సాగు నీరు విడుదల చేయలేదు....

ఒక్క దేవాదుల ఎత్తిపోతల పథకం నుండి మాత్రమే సాగు నీరు విడుదల చేస్తున్నాం....నెల రోజులుగా ముందస్తు చర్యలు తీసుకొని రిజర్వాయర్లు నింపడం వల్లే నీటి విడుదల సాధ్యం అయింది.....ప్రస్తుత కరువు పరిస్థితుల్లో ఉమ్మడి జిల్లాకు దేవాదుల పెద్ద దిక్కుగా మారింది....ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల జరుగుతుంది....రైతులందరు బాధ్యత నీటిని సద్వినియోగం చేసుకొని పంటలను కాపాడుకోవాలి.....రైతులు వాతావరణ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి....దేవాదుల ద్వారా రఘునాథపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు అందుతుంది.....రఘునాథపల్లి మండల కేంద్రంలో త్వరలోనే 100కోట్లతో 220 కేవి సబ్ స్టేషన్ మంజూరు కాబోతుంది.....ఎమ్మెల్యే అయిన ఈ రెండున్నర ఏళ్లలో నియోజకవర్గంలో 500కోట్లతో అన్ని రకాల రోడ్ల అభివృద్ధి.....దీనికి సంబందించిన వివరాలు అన్ని కూడా ప్రజల ముందు ఉంచుతున్నాను.....నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో ఎదో ఒక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి....నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి.....ప్రజల గురించి, అభివృద్ధి గురించి పట్టించుకోకుండా చిల్లర పనులతో చెడ్డ పేరు తెచ్చిన వారు చాలా మాట్లాడుతున్నారు.....బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నాయి....సోషల్ మీడియా ద్వారా డబ్బులు ఇచ్చి అసత్య ప్రచారాలు చేయిస్తున్నారు....వాస్తవాలు ప్రజల దృష్టికి రావాలి కానీ తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదు.....కేటీఆర్, హరీష్ రావులకు ఎదో జబ్బు ఉన్నట్లు ఉంది....ప్రతీ రోజు మీడియాలో కనిపించకుండా ఉండలేకపోతున్నారు....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర ఏళ్లలో ఒక్క చుక్క నీరు కూడా కాళేశ్వరం నుండి ఎత్తిపోయాలేదు.....కాళేశ్వరం వాడకుండానే దేశంలో అత్యధిక వరి ధాన్యం దిగుబడి సాధించాం.....మెడిగడ్డ కుంగిపోయిన రోజు బిఆర్ఎస్సే అధికారంలో ఉంది.....చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వం పై నిరాధర ఆరోపణలు చేస్తున్నారు...ఆనాడు కేసీఆరే బేసిన్ లు లేవు... బేషజాలు లేవు అన్నాడు....ఈ రోజు గోదావరి, కృష్ణ జలాలపై హక్కులు కోల్పోతున్నాం అంటున్నారు.....ప్రజల దృష్టి మరల్చడానికే బిఆర్ఎస్





దిగజారుడు రాజకీయాలు చేస్తుంది....తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి.....అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి....స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని దేవాదుల రిజర్వాయర్ల ద్వారా రైతుల పంటలను కాపాడడం కోసం గత నెల రోజులుగా రిజర్వాయర్లలో నీటిని నింపేందుకు కృషి చేసి సాగు నీరు విడుదల చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి పంట కాలువల ద్వారా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వలను ఎమ్మెల్యే గారు పరిశీలించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు వరకు సాగు నీరు వెళ్లే విధంగా నీటి విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ నుండి వెళ్లే నీరు ఎక్కడ నిరూపయోగం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ప్రతీ నీటి చుక్కను పొదుపుగా వాడుకొని పంటలను కాపాడుకోవాలని రైతులను కోరారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కొత్తగా వరి సాగు చేయకుండా ఇప్పటికే వేసిన వరి నాట్లను, ఆరుతడి పంటలను కాపాడుకోవాలని తెలిపారు.





# పేషీలే అడ్డా.. పైరవీలే పని...!.?

### సచివాలయంలో 'సో కాల్డ్' మీడియా ప్రతినిధుల హల్‌చల్‌పై తీవ్ర చర్చ

### పీఏలతో సాన్నిహిత్యం.. అధికారులపై ఒత్తిళ్లు.. మంత్రుల వద్ద సిఫారసులు

### "పని చేయకపోతే వార్తలు రాస్తాం.. సోషల్ మీడియాలో వైరల్ చేస్తాం" అంటూ బెదిరింపుల ఆరోపణలు....?

**హైదరాబాద్,అన్వేషనేత్రం :**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన మీడియా గుర్తింపును కొందరు వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారన్న ఆరోపణలు సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. జర్నలిస్టులమంటూ మంత్రుల పేషీల చుట్టూ తిరుగుతూ వ్యక్తిగత పనులు చక్కబెట్టేందుకు అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

#### మంత్రుల పేషీలే అడ్డాగా..

విద్య, వైద్యం, సంక్షేమం, రెవెన్యూ, వ్యవసాయం,




పంచాయతీరాజ్ వంటి కీలక శాఖల పేషీల వద్ద కొందరు వ్యక్తులు తరచూ కనిపిస్తున్నారన్న చర్చ ఉంది. మంత్రి సమావేశాల్లో ఉన్నా లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడం, పీఎస్‌వోలు, భద్రతా సిబ్బందిపై మీడియా గుర్తింపును చూపిస్తూ ఒత్తిడి తీసుకురావడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

#### పీఆర్వో వద్దంటే.. పీఏల వద్దకు...!

శాఖల మీడియా సమన్వయంలో పీఆర్వోలు కీలక పాత్ర పోషిస్తారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పనులను చేయలేమని పీఆర్వోలు స్పష్టం చేస్తే.. కొందరు నేరుగా మంత్రుల పీఏలను ఆశ్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.పీఏలతో సాన్నిహిత్యం పెంచుకుని.. వారి ద్వారా మంత్రుల వద్ద సిఫారసులు చేయించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న విమర్శలు సచివాలయంలో వినిపిస్తున్నాయి.

#### "పని చేయకపోతే వార్తలు రాస్తాం"...?

తమకు అనుకూలంగా పని చేయకపోతే వార్తలు రాస్తామని, సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని కొందరు పీఆర్వోలు, అధికారులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవాలను సంబంధిత అధికారులు విచారించి నిర్ధారించాల్సి ఉంది.

#### నిజమైన జర్నలిస్టులకు ఇబ్బందులు

కొంతమంది వ్యవహారశైలి కారణంగా వృత్తిపరంగా పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీనియర్ మీడియా ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం మీడియా గుర్తింపును వినియోగిస్తే.. మొత్తం మీడియా వ్యవస్థపైనే ప్రజల్లో అపనమ్మకం ఏర్పడే ప్రమాదం ఉందని అంటున్నారు.

#### కట్టడి లేకుంటే ప్రభుత్వానికే చెడ్డపేరు

సచివాలయంలోకి వచ్చే మీడియా ప్రతినిధుల సంస్థల వివరాలు, అక్రిడిటేషన్, వృత్తిపరమైన కార్యకలాపాలను నిబంధనల ప్రకారం పరిశీలించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మీడియా స్వేచ్ఛను కాపాడటం ఎంత ముఖ్యమో.. ఆ స్వేచ్ఛను వ్యక్తిగత పైరవీలకు ఉపయోగించకుండా చూడటం కూడా అంతే ముఖ్యం.ప్రజల తరఫున ప్రశ్నించాల్సిన జర్నలిస్టులు.. వ్యక్తిగత పనుల కోసం అధికారులపై ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలు నిజమైతే వాటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.సచివాలయంలో 'మీడియా' పేరుతో జరుగుతున్న పైరవీలకు అడ్డుకట్ట పడుతుందా?దళారుల పైరవీలను కట్టడి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం పై ఉంది.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అనిశ్చితిలో మూడు కీలక బిల్లులు



జులై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మరో మూడు రోజుల్లో ముగియనున్నాయి. అయినప్పటికీ విపక్షాల నిరసనలతో వాయిదాలు కొనసాగుతున్నాయి తప్ప కీలక బిల్లులపై చర్చ జరగడం లేదు. పేపర్ లీకేజీ వ్యతిరేక సవరణ బిల్లు మాత్రమే ఇప్పటివరకు ఉభయ సభల ఆమోదం పొందింది. మరో మూడు బిల్లులు ఎలాంటి చర్చలేకుండా ఆమోదం పొందగా, మరో రెండు బిల్లులు విపక్షాల నిరసనల మధ్య మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. మహిళా రిజర్వేషన్, నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ) సవరణ బిల్లుల భవితవ్యం ఇంకా అనిశ్చితిలో కొనసాగుతోంది. సోమవారం కూడా ఈ బిల్లులు చర్చకు రాకపోవడం గమనార్హం. మహిళా రిజర్వేషన్, నియోజక వర్గాల పునర్విభజన బిల్లులు ఆమోదం పొందేలా విపక్షాలు సహకరించాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు రెండు సార్లు విపక్ష నేత రాహుల్ గాంధీని కలిశారు. అయితే ఈ ప్రతిపాదిత చట్టాలపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన పట్టుబట్టినట్టు ఆయా వర్గాలు తెలిపాయి. లోక్‌సభలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని, 2029 నుంచి ఇది అమలులోకి రావాలని ప్రతిపాదించారు. అలాగే లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని ప్రతిపాదించారు. ప్రతిపక్ష పార్టీలతో ప్రభుత్వం చర్చించిన తరువాత కొన్ని విపక్షాలు, మహిళా బిల్లు రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల ఆమోదం విషయంలో తమ కఠిన వైఖరి కొంత సడలించినట్టు సంకేతాలు కనిపించాయి. అయితే కాంగ్రెస్, దాని మిత్ర పక్షాల్లో ఎక్కువ పార్టీలు ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాయి. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్‌ఎ) సవరణ బిల్లును కూడా కాంగ్రెస్‌తో సహా మిగతా విపక్షాలు ఆమోదించడం లేదు. మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడానికి, నియోజకవర్గాలను పునర్విభజించడానికి ప్రతిపాదించిన బిల్లును గత ఏప్రిల్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పటికీ, రాజ్యాంగ సవరణ ఆమోదానికి అవసరమైన రెండు మూడు వంతుల మెజారిటీ లభించకపోవడంతో ఓడిపోయింది. ఎఫ్‌సిఆర్‌ఎ సవరణ బిల్లు విషయంలో కాంగ్రెస్ వైఖరి కఠినంగా కనిపిస్తోంది. విదేశీ నిధులు పొందే సంస్థలపై పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడానికి, లైసెన్సు కోల్పోయిన స్వచ్ఛంద సంస్థల ఆస్తులను స్వాధీనం చేసుకుని, వాటిని నిర్వహించే అధికారాన్ని కలిగిన కొత్త 'అధికారిక నియామక వ్యవస్థ' ఏర్పాటు చేయడానికి బిల్లులో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్‌తోపాటు విపక్షాలు, క్రైస్తవ సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. విదేశీ విరాళాలతో నిర్మించిన ఆస్తులపై ప్రభుత్వానికి విస్తృత అధికారాలు కల్పించడంవల్ల స్వచ్ఛంద, మతపరమైన సంస్థల స్వయం ప్రతిపత్తికి ముప్పు ఏర్పడవచ్చని ఆందోళన చెందుతున్నాయి. ఈ బిల్లు, మైనారిటీలు, స్వచ్ఛంద సంస్థలను లక్షంగా చేసుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, దీన్ని సభలో ప్రవేశ పెడితే తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఆదివారం కేరళలోని అలప్పుజలో ఒక కార్యక్రమంలో హెచ్చరించారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ 2023 శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో 146 మంది ఎంపిలను మోడీ ప్రభుత్వం సస్పెండ్ చేయించిందని గుర్తు చేస్తూ కనీస ప్రతిపక్షం మాత్రమే సభలో ఉన్న సమయంలో అనేక కీలక చట్టాలు ఆమోదించబడ్డాయని, అలాంటి చరిత్ర పునరావృతం కాకూడదని హెచ్చరించారు. డీలిమిటేషన్ బిల్లును డిఎంకె గతంలో వ్యతిరేకించింది. భవిష్యత్తులో కూడా దీన్ని వ్యతిరేకిస్తామని డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. శిరోమణి అకాలీదళ్ ఆరేళ్ల క్రితం మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని సాగించి చివరకు విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆనాటి నుంచి ఎన్‌డిఎ ప్రభుత్వానికి దూరంగా ఉంటున్న అకాలీదళ్ మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు మద్దతు తెల్పడం ముఖ్య విశేషం. ఎన్‌సిపి (ఎస్‌పి) వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి వ్యాఖ్య చేయడం లేదు. బిల్లు వస్తే కూటమి భాగస్వాములతో చర్చిస్తానని ఆమె పేర్కొన్నారు. ఎఫ్‌సిఆర్‌ఎ బిల్లును మాత్రం ఆమె వ్యతిరేకించారు. విదేశాల నుంచి వచ్చే నిధులను ఎప్పుడూ అనుమానాస్పదంగా చూడకూడదని, ఈ బిల్లును కేంద్రం పూర్తిగా ఉపసంహరించుకోవాలని లేదా జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) పరిశీలనకు పంపాలని డిమాండ్ చేశారు. ఏక్‌నాథ్ షిండే (యుబిటి) నేతృత్వంలోని శివసేనకు చెందిన ఏడుగురు ఎంపిలు కలిసిన తరువాత లోక్‌సభలో ఎన్‌డిఎ కూటమి బలం 299 వరకు చేరుకుంది. 20 ఎన్‌సిపిఐ ఎంపిలోల ముగ్గురు ముస్లిం ఎంపిలు బిల్లుల విషయంలో ఎన్‌డిఎ అధికార కూటమికి మద్దతు ఇవ్వడం పట్ల తమ వైఖరి ఏమిటో ఇంకా స్పష్టం చేయడం లేదు. పెట్టుబడులకు హబ్ తెలంగాణ ాాాసజవతీఅంవఎవత్ అయితే ప్రస్తుత లోక్‌సభ లోని సభ్యుల సంఖ్య ఆధారంగా రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి అవసరమైన 360 ఓట్లకు ప్రభుత్వం ఇంకా చాలా దూరంలో ఉంది. సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన నాలుగు బిల్లులు ట్రైబ్యునల్ సంస్కరణల బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్‌మెంట్, గనులు, ఖనిజాల సవరణ బిల్లు, కేరళ పేరు మార్పు బిల్లు, నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ బిల్లు ఆమోదం పొందాయి. పార్లమెంట్ సమావేశాలు మరో మూడు రోజుల్లో ముగిసి పోతున్న తరుణంలో ముఖ్యమైన మూడు కీలక బిల్లులపై ప్రభుత్వం ఎంతవరకు చర్చిస్తుందో ఇప్పుడు ఆసక్తిగా మారింది. ప్రతిపక్షాలతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నా ఫలించడం లేదు. పార్లమెంట్‌లో ప్రతిష్టంభన ఇలాగే కొనసాగితే ఈ సమావేశాల్లో ఈ మూడు బిల్లులు ఆమోదం పొందడం కష్టమే.

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది.

ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10–15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

# నల్లగొండ ఆర్‌టీసీ బస్‌స్టాండ్‌లో 'జేబుల దొంగల' ముఠా అరెస్ట్...




లిముగ్గురు సభ్యుల అంతర్జిల్లా జేబుదొంగల ముఠాను అరెస్ట్ చేసిన నల్లగొండ ×× టౌన్ పోలీసులు...లినిందితుల నుంచి 2 సెల్‌ఫోన్లు, ఒక ఆటోరిక్షా, ?3,000 నగదు స్వాధీనం... లిఆగస్టు 12న నల్లగొండ బస్‌స్టాండ్‌లో ముగ్గురు మహిళల నుంచి 2 సెల్‌ఫోన్లు, ?3,800 నగదు చోరీ చేసినట్లు నిర్ధారించిన పోలీసులు...లిఆగస్టు 13న మరోసారి చోరీకి యత్నిస్తుండగా పట్టుకున్నా పోలీసులు...లిసీఐ ఖ. ఆది రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఆపరేషన్...
లిఈ ముఠాపై గతంలో పటాన్‌చెరువు, జీడిమెట్ల, ఎల్‌బీ నగర్, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 16 కేసులు ఉన్నట్లు విర్ధరించిన పోలీసులు...లిగతంలో చంచల్‌గూడ జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలైన తర్వాత మళ్లీ చోరీలకు పాల్పడుతున్నా దొంగల ముఠా...లిడీఎస్పీ ఖ. శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఆపరేషన్ నిర్వహించారు...లిపోలీసు సిబ్బంది ఐ. సైదా బాబు, +. మానస, ఉమారాణి, విజయకుమారి, రాధిక, బాలకోటి, షకీల్లను అభినందించిన జిల్లా ఎస్పీ



జిల్లాల సదస్సు పర్యటన భాగంలో ఈరోజు వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద సెంటాప్ ఇస్తున్న వీ = ౢా ా రాష్ట్ర అధ్యక్షులు కేదాసి. మోహన్ మాదిగ. వీ =ౢా ా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ



ఈరోజు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ



ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రంలో జనగామ జిల్లా రెండవ స్థానాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన గౌరవ పార్లమెంట్ సభ్యులు, గౌరవ పార్లమెంట్ కోఆర్డినేటర్లు, గౌరవ శాసనసభ సభ్యులు, గౌరవ శాసనసభ ఇన్‌చార్జీలు,శాసనసభ కోఆర్డినేటర్లు, కన్వీనర్లు, ాҳ= శిక్షణ కార్యక్రమ ట్రైనర్లు, ముఖ్యంగా ప్రతి ఒక్క దీూా కు, అలాగే నాయకులు మరియు కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు.మీ అందరి సమన్వయం, అంకితభావం మరియు నిరంతర కృషి కారణంగానే జనగామ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానాన్ని సాధించడం సాధ్యమైంది.ఇదే ఉత్సాహం మరియు పట్టుదలతో ాҳ= ప్రక్రియ రెండవ దశలో కూడా మరింత చురుకుగా, మరింత వేగంగా ముందుకు సాగుదాం. ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఓటరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుందాం.జనగామ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేద్దాం.రెండవ దశలో కూడా ఇదే ఉత్సాహంతో, మరింత వేగంతో ముందుకుసాగాలి.

డీసీసీ అధ్యక్షురాలు
శ్రీమతి ధన్వంతి లక్ష్మీనారాయణ




# మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చొరవతో మెదక్‌లో ర్యాపిడో సేవలకు శ్రీకారం

**ప్రజల ప్రయాణ సౌకర్యానికి పెద్దపీట.. మెదక్‌కు మరో ఆధునిక సేవను చేరువ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్**

**ప్రజల అవసరాలను గుర్తిస్తూ.. మెదక్ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మైనంపల్లి రోహిత్ ముందడుగు**

మెదక్: మెదక్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన, సులభమైన మరియు ఆధునిక ప్రయాణ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మరో కీలక చొరవ తీసుకున్నారు. మెదక్‌లో ర్యాపిడో (ఖుజూఅఉశీ) బైక్ ట్యాక్సీ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఆయన చేసిన ప్రయత్నం ప్రజలకు మరో ప్రయాణ ప్రత్యామ్నాయాన్ని చేరువ చేయనుంది.ప్రజల రోజువారీ అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా కొత్త సేవలను మెదక్‌కు తీసుకురావడంపై ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ దృష్టి సారిస్తున్నారు. రవాణా సౌకర్యాలను మరింత విస్తరించి సామాన్య ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయాలనే ఉద్దేశంతో ర్యాపిడో సేవల విషయంలో ఆయన చూపిన చొరవకు ఆయన మద్దతుదారులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

మైనంపల్లి రోహిత్ చొరవతో ప్రజలకు మరో ప్రయాణ ప్రత్యామ్నాయం

మెదక్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, సాధారణ ప్రజలు అనేక అవసరాల కోసం పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు.ముఖ్యంగా తక్కువ దూరాలకు ప్రయాణించాల్సిన సందర్భాల్లో ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు మరో సులభమైన ప్రయాణ ఎంపిక అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ర్యాపిడో సేవలను మెదక్‌కు చేరువ చేయడానికి చొరవ చూపారు.

ర్యాపిడో సేవలు అందుబాటులోకి రావడం ద్వారా యాప్‌లో లభించే సేవలు, ఛార్జీలను పరిశీలించి ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా బైక్ ట్యాక్సీని ఎంచుకునే అవకాశం ఉంటుంది.

ప్రజల రోజువారీ సమస్యలపై మైనంపల్లి రోహిత్ ప్రత్యేక దృష్టి

ప్రజల సమస్యలను తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటికి ఆచరణాత్మక పరిష్కారాలను తీసుకురావడం కూడా ముఖ్యమనే దృక్పథంతో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ముందుకు సాగుతున్నారని ఆయన వర్గాలు పేర్కొంటున్నాయి.మెదక్ పట్టణంలోని మార్కెట్ ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, బస్‌స్టాండ్, కార్యాలయాలు తదితర ప్రాంతాలకు తక్కువ దూరాల్లో ప్రయాణించాల్సిన వారికి బైక్ ట్యాక్సీ సేవలు మరో ఉపయోగకరమైన ఎంపికగా మారే అవకాశం ఉంది.

మైనంపల్లి రోహిత్ అభివృద్ధి దృక్పథం.. మెదక్‌కు ఆధునిక సేవలు

"అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాల నిర్మాణమే కాదు.. ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసే ఆధునిక సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావాలి" అనే దృక్పథంతో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పనిచేస్తున్నారని ఆయన మద్దతుదారులు పేర్కొంటున్నారు.సాంకేతికత ఆధారిత సేవలు మెదక్ ప్రజలకు మరింత చేరువ కావడం, రవాణా సౌకర్యాలు విస్తరించడం, యువతకు కొత్త అవకాశాలు ఏర్పడడం వంటి అంశాలపై ఆయన చూపుతున్న ఆసక్తిలో ర్యాపిడో సేవల చొరవ కూడా భాగంగా నిలుస్తోంది.

యువతకు అవకాశాలు.. మైనంపల్లి రోహిత్ చొరవతో మరో మార్గం

ర్యాపిడో సేవల విస్తరణ ప్రయాణికులకు మాత్రమే కాకుండా స్థానిక యువతకు కూడా ఆదాయ అవకాశాలను అందించే అవకాశం ఉంది.సంస్థ నిర్దేశించిన అర్హతలు, నిబంధనలకు




అనుగుణంగా స్థానిక యువత ర్యాపిడో కెప్టెన్లుగా నమోదు చేసుకుని సేవలు అందించడం ద్వారా ఆదాయం పొందవచ్చు.మెదక్ యువతకు అవకాశాలు పెరగాలి, కొత్త ఆదాయ మార్గాలు అందుబాటులోకి రావాలి అనే దిశగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేస్తున్న ప్రయత్నాలకు ఇటువంటి సేవలు మరింత తోడ్పడే అవకాశం ఉంది.

ప్రయాణ సమయం ఆదా.. ప్రజల సౌకర్యానికి మైనంపల్లి రోహిత్ ప్రాధాన్యం

మెదక్ పట్టణంలో ట్రాఫిక్ రద్దీ ఉన్న సమయాల్లో తక్కువ దూరాలకు బైక్ ట్యాక్సీ మరో ప్రయాణ ఎంపికగా ఉపయోగపడవచ్చు. ముఖ్యంగా ఆసుపత్రులు, బస్‌స్టాండ్, విద్యాసంస్థలు, కార్యాలయాలు తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారికి ఇది సౌకర్యవంతంగా మారే అవకాశం ఉంది.ప్రజల విలువైన సమయం ఆదా కావడం, రోజువారీ ప్రయాణం మరింత సులభతరం కావడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక రవాణా సేవలను మెదక్‌కు చేరువ చేయడంపై ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చూపుతున్న చొరవ ప్రాధాన్యత సంతరించుకుంది.

టెక్నాలజీని ప్రజలకు చేరువ చేస్తున్న మైనంపల్లి రోహిత్

ర్యాపిడో యాప్ ద్వారా ప్రయాణికులు అందుబాటులో ఉన్న రైడ్ ఆప్షన్లను పరిశీలించి పికప్ పాయింట్, గమ్యస్థానాన్ని నమోదు చేసి రైడ్ కోరుకోవచ్చు. రైడ్ బుక్ చేసే ముందు యాప్‌లో చూపించే ఛార్జీ, డ్రైవర్, వాహన వివరాలను పరిశీలించుకోవచ్చు.ఇలాంటి సాంకేతిక ఆధారిత సేవలు మెదక్‌లో విస్తరించడం ద్వారా పట్టణ ప్రజలకు మరిన్ని ప్రయాణ ఎంపికలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

ప్రజల అవసరాలే ఎజెండాగా మైనంపల్లి రోహిత్

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ప్రజలకు నేరుగా ఉపయోగపడే సేవలు, మౌలిక వసతులు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని ఆయన మద్దతుదారులు చెబుతున్నారు.రవాణా సౌకర్యాల నుంచి యువతకు అవకాశాల వరకు, ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆయన విధానంలో ర్యాపిడో సేవలను మెదక్‌కు చేరువ చేయడం మరో ముందడుగుగా వారు అభివర్ణిస్తున్నారు.

మెదక్ అభివృద్ధి -- ప్రజల సంక్షేమం.. మైనంపల్లి రోహిత్ లక్ష్యం

మెదక్ ప్రజలకు అవసరమైన సేవలను గుర్తించి వాటిని అందుబాటులోకి తీసుకురావడం, ఆధునిక సౌకర్యాలను విస్తరించడం, యువతకు అవకాశాలు కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాలకు డాక్టర్ మైనంపల్లి రోహిత్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన వర్గాలు పేర్కొంటున్నాయి.ర్యాపిడో సేవల విషయంలో ఆయన తీసుకున్న చొరవను కూడా "ప్రజల సౌకర్యమే ప్రాధాన్యం -- మెదక్ అభివృద్ధే లక్ష్యం" అనే దిశగా కొనసాగుతున్న ప్రయత్నాల్లో మరో అడుగుగా వారు పేర్కొంటున్నారు.

ర్యాపిడో సేవలను ఎలా ఉపయోగించుకోవాలి

ప్రయాణికులు రాపిడో అధికారిక యాప్‌ను ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, మొబైల్ నంబర్‌తో లాగిన్ కావాలి. యాప్‌లో తమ ప్రాంతంలో అందుబాటులో ఉన్న రైడ్ ఆప్షన్లను పరిశీలించి, దీఅవెవ ఆప్షన్ అందుబాటులో ఉంటే పికప్ పాయింట్ మరియు గమ్యస్థానాన్ని నమోదు చేసి రైడ్ బుక్ చేసుకోవచ్చు.ప్రయాణానికి ముందు యాప్‌లో చూపించే ఛార్జీ, డ్రైవర్, వాహన వివరాలను ధృవీకరించుకోవడంతో పాటు హెల్మెట్ ధరించడం, సంస్థ సూచించే భద్రతా నిబంధనలను పాటించడం అవసరం.

మైనంపల్లి రోహిత్ చొరవ.. మెదక్ ప్రజల సౌకర్యానికి మరో ముందడుగు

ప్రజల రోజువారీ అవసరాలను గుర్తించి కొత్త సేవలను మెదక్‌కు తీసుకురావడం ద్వారా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు.ప్రజలకు సౌకర్యం.. యువతకు అవకాశాలు.. మెదక్‌కు ఆధునిక సేవలు.. నియోజకవర్గానికి మరింత అభివృద్ధి అనే లక్ష్యాలతో మైనంపల్లి రోహిత్ చేస్తున్న ప్రయత్నాల్లో ర్యాపిడో సేవల చొరవ మరో ముఖ్యమైన అడుగుగా నిలుస్తోంది.

ప్రజల సౌకర్యమే ప్రాధాన్యం.. వెదక్ అభివృద్ధే లక్ష్యం

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ నాయకత్వంలో మెదక్‌కు మరిన్ని ఆధునిక సేవలు, అవకాశాలు అందుబాటులోకి రావాలని ఆయన మద్దతుదారులు ఆకాంక్షిస్తున్నారు

# నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నేత భరోసా

**వరంగల్:**

14వ డివిజన్ బాలాజీనగర్‌లో ఆకస్మికంగా మృతి చెందిన దళిత నిరుపేద కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ అండగా నిలిచారు. గురువారం మృతుడు చిలువేరు అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని ఓదార్పు తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. గౌరవ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి దృష్టికి కుటుంబ పరిస్థితులను తీసుకెళ్లి, అర్హత మేరకు ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ మంజూరయ్యేలా కృషి



చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి సౌరము చిన్ని, డివిజన్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు ఇనుముల బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు అరూరి రాజు, గొర్రె ప్రశాంత్, స్వరాజ్, రఘు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ కమిటీల బలోపేతంపై సమావేశం







మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్‌కేసర్, జవహర్ నగర్, చంద్రపురి కాలనీ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీలు, అనుబంధ సంఘాల అధ్యక్షుల పేర్ల సేకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జల కాంతం గారు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి గారు, మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, అనుబంధ సంఘాలకు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడం, ప్రతి విభాగంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడంపై నాయకులతో చర్చించారు. అనుబంధ సంఘాల అధ్యక్షుల పేర్ల సేకరణ ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేసి, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బోనాలకు వచ్చే భక్తులకు ఆలయాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి

## ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## అధికారులను కోరిన ,పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ లో బోనాల పండుగను పురస్కరించుకొని శ్రీ పోచమ్మ ,మహంకాళి అమ్మ ఆలయాల వద్ద అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులతో కలిసి గురువారం పరమేశ్వర్ రెడ్డి,రజితపరమేశ్వర్ రెడ్డి పోచమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఏర్పాటు చేయాల్సిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ లో అన్ని అమ్మవారి ఆలయాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా వసతులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా దేవాలయాల ప్రాంగణంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు అన్ని ఆలయాల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.







కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ గారు,ఏఈ రాజ్ కుమార్ గారు,సానిటేషన్ అధికారులు నీలిమ గారు,పుష్పలత గారు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ గారు,తెల్కల మోహన్ రెడ్డి గారు,దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మురళి కృష్ణారెడ్డి, గొరిగే ఐలయ్య, భాస్కర్, సాగ శేఖర్, సోమ జంగయ్య, పయ్యావుల మోహన్, సతీష్ గౌడ్, జగన్, శ్రీనివాస్, విజయ భాస్కర్, శ్రీధర్, విజయేందర్, రాజు, పాండు, సంపత్, భరత్, కిరణ్ గజ్జల వెంకట్ రెడ్డి,రమణ,ప్రతాప్ రెడ్డి భాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం.. విద్యార్థిపై భారీ వేపచెట్టు కొమ్మ కూలి మృతి











యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బాగాయత్ పాఠశాల ఆవరణలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాఠశాల మైదానంలో విద్యార్థులు ఆడుకుంటుండగా ఆవరణలోని భారీ వేపచెట్టు కొమ్మ ఒక్కసారిగా విద్యార్థులపై కూలిపోయింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను చికిత్స నిమిత్తం వివిధ ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనలో హలిమా అనే విద్యార్థిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందింది. ఘటన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు బీబీనగర్ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మృతి చెందిన విద్యార్థిని హలిమా కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గాయపడిన పలువురు విద్యార్థులకు చికిత్స నిమిత్తం ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులపై చెట్టు కొమ్మ కూలి ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన హలిమా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఉప్పల్ లో ప్రయాణీకులకు తిప్పళ్ళు తప్పేలా బస్ స్టేషన్ నిర్మాణం..!

## రూ.3.20 కోట్లతో ఆధునిక హంగులతో ఏర్పాటు

## త్వరలోనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు

## ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్ లో ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉండేలా బస్ స్టేషన్ నిర్మాణం చేపట్టబోతున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునిక హంగులతో సరికొత్తగా రూ. 3.20 కోట్ల నిధులతో పనులను త్వరలోనే చేపట్టి సకాలంలో అందుబాటులోకి తేనున్నట్టుగా చెప్పారు. పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి గురువారం ఆర్టీసీ అధికారులు మేనేజర్ రామ్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ రోహిణి, మెకానికల్ ఇంజినీర్ వ్యాస్ ఉప్పల్ వీటీ(ఖ ఖుఖుఅ) కమాన్ ప్రాంతంలోని బస్టాండ్ ను పరిశీలించారు. రూ. కోటి 10 లక్షలతో సిమెంట్ కాంక్రీట్ డ్రైవ్‌వేలు, ప్లాట్ ఫారమ్‌లు నిర్మాణం చేయనున్నట్లుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఇదే కాకుండా హెవీ-డ్యూటీ జజ రోడ్లు,: జిల్లాల, సిటీ బస్సుల బరువును తట్టుకునేలా అత్యంత మన్నికైన ఎణఖీ కాంక్రీట్ రోడ్ల నిర్మాణం చేస్తారన్నారు. బస్సులు ఒకదానికొకటి అడ్డురాకుండా క్రమపద్ధతిలో ఆగడానికి 8 నుండి 10 బస్ బేల ఏర్పాటు సైతం జరుగుతుందన్నారు. దీంతో మెయిన్ రోడ్డుపైకి బస్సులు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు ఉప్పల్ రోడ్డుపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా విశాలమైన టర్నింగ్ రేడియస్ రూపకల్పన చేస్తారన్నారు. రూ. 75 లక్షలతో ప్రయాణికులకు విశాలమైన నిరీక్షణ ప్రాంగణం, వెయిటింగ్ షెడ్, ఫ్యాన్లు, లైటింగ్, స్టెయిన్‌లెస్ స్టీల్ (ూూ) బెంచీల సౌకర్యాలను ఏర్పాటు చేస్తారన్నారు. రూ. 35 లక్షలతో సులభ్ కాంప్లెక్స్, మరుగుదొడ్ల సముదాయం, పురుషులు, మహిళలు, దివ్యాంగులకు, వయోవృద్ధులకు వేర్వేరుగా వెస్టన్, ఇండియన్ శైలి మరుగుదొడ్లు నిర్మాణం చేస్తారన్నారు. ప్రయాణికులకు నిరంతర నీటి సరఫరా కోసం ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్, ఆటోమేటిక్ పంపింగ్ సిస్టమ్, వాష్ బేసిన్లు, టైల్స్ ఫ్లోరింగ్, సరైన గాలి, వెలుతురు వచ్చేలా వెంటిలేషన్ డిజైన్ వంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. రూ. 40 లక్షలతో ఆర్టీసీ సిబ్బంది విశ్రాంతి భవనం, సుదూర ప్రాంతాల నుండి వచ్చే డ్రైవర్లు, కండక్టర్లు అలసట తీర్చుకోవడానికి మంచాలు, ఫ్యాన్లు, వారి వస్తువులను భద్రపరుచుకోవడానికి లాకర్ సదుపాయం కూడా కల్పిస్తారన్నారు.

### రూ.30 లక్షలతో కాంపౌండ్ వాల్, ప్రాంగణ భద్రత

రక్షణ గోడ బస్టాండ్ సరిహద్దుల చుట్టూ ఉన్న పాత కాంపౌండ్ వాల్‌ను బాగుచేసి, ఎత్తు పెంచి భద్రతను పెంచడం, హై-మాస్ట్ ఎల్ఈడీ లైటింగ్ ఏర్పాటు జరుగుతుంది. రూ. 30 లక్షలతో ప్రయాణికుల కనీస సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ఆర్ఓ (ూూ) తాగునీటి ప్లాంట్ ప్రయాణికులందరికీ ఉచితంగా స్వచ్ఛమైన, చల్లని తాగునీరు అందించే ూూ వాటర్ ప్లాంట్ ను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమం లో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ గారు,తెల్కల మోహన్ రెడ్డి గారు,దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మురళి కృష్ణారెడ్డి,





గొరిగే ఐలయ్య, భాస్కర్, సాగ శేఖర్, సోమ జంగయ్య, పయ్యావుల మోహన్, సతీష్ గౌడ్, జగన్, శ్రీనివాస్, విజయ భాస్కర్, శ్రీధర్, విజయేందర్, రాజు, పాండు, సంపత్, భరత్, కిరణ్ గజ్జల వెంకట్ రెడ్డి,రమణ,ప్రతాప్ రెడ్డి భాసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు భోజనం ప్లేట్లు,పండ్లు పంపిణీ

## ఎమ్మెల్యే సతీమణి మాధవి,కుమారుడు సాయి ప్రసన్నా రెడ్డి

## -దాతల సహకారం అభినందనీయం

**మిర్యాలగూడ,అన్వేషనేత్రం :**

ఎమ్మెల్యే సతీమణి మాధవి,కుమారుడు సాయి ప్రసన్నా రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్లేట్లు,పండ్లు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ మేడ సురేందర్ రెడ్డి సుచరిత దంపతులు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామం లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ మేడ సురేందర్ రెడ్డి సుచరిత దంపతులు,మేడ వెంకట్ రెడ్డి సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు,పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవి, కుమారుడు సాయి ప్రసన్న రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ అభివృద్ధికి మా నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పక చేయడం జరుగుతుందని,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. దాత మేడ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే సతీమణి మాధవి,కుమారుడు సాయి ప్రసన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమా,గ్రామ కార్యదర్శి రాధ,వార్డు సభ్యులు జానయ్య, అయోధ్య, లక్ష్మమ్మ,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బట్టు వెంకన్న,షాబుద్దీన్,బొంగరాల కిరణ్,మేడ వెంకటరెడ్డి,సంజీవ,ప్రసాద్, వీరబాబు, మేధా ఫౌండేషన్ ఫౌండర్స్ నాగరాజు,వేణు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ నగరపాలక సంస్థలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**నల్లగొండ, ఆగష్టు 13 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్టు 15న ఉదయం 8:15 గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. అలాగే కార్యక్రమానికి సంబంధించిన వార్తలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో విస్తృతంగా ప్రచురించడంతో పాటు, మీడియా ప్రతినిధులు సకాలంలో హాజరై వేడుకలను కవర్ చేయాలని నల్గొండ నగరపాలక సంస్థ తరఫున విజ్ఞప్తి చేశారు.

# నల్గొండ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు యుఎస్పిసి సభ్యుల నిరసన



**నల్గొండ ఆగస్టు 13 (అన్వేషనేత్రం):**

యూఎస్పిసి నాలుగు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్లగొండ మండలం డిప్యూటీ ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్పిసి నల్లగొండమండలం, నల్లగొండ టౌన్ కమిటీ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ ఎఫ్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, డిటిఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఏడుకొండలు, మండలసభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ, కే ఆంజనేయులు, శ్రీనివాస రవి, పి రాజశేఖర్, ఉమాదేవి కోటయ్య,నీరజ, సురేందర్ సంజీవరెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసరావు, ఇంతియాజు వేలాద్రి, అన్సారి తదితరులు పాల్గొన్నారు. ఈ వినతి పత్రంలో ప్రధాన అంశాలు పిఆర్సి నివేదికను వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పెన్షనర్ల అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలని, పాఠశాలల మూసివేత ఆలోచనలు విరమించుకోవాలని, కేజీబీవీ యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం బేసిక్ అమలు చేయాలని,నూతన డివోలను, డిప్యూటీవోలను నియమించాలనే ప్రధాన డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 13 ( అన్వేషనేత్రం ):**

గ్రామదేవత అయినటువంటి శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మురిసెట్టి నివేదిత లక్ష్యాలు అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు పిల్లలమర్రి స్థానిక కౌన్సిలర్ కోడి నాగరాజ్ యాదవ్ ఆహ్వానం మేరకు శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పిల్లలమర్రి ప్రాంత పట్టణ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఎల్లప్పుడూ ఉండి వారి జీవితాల్లో అష్టైశ్వర్యాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ ఈ సందర్భంగా బోనాల పండుగను పురస్కరించుకుని భక్తులకు, వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎడ్ల గంగాభవాని, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ



దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, 11వ వార్డు అధ్యక్షుడు చందా సైదులు, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ లాల్, దేవాలయ చైర్మన్ కొండ వెంకన్న, నాయకులు చింత సైదులు, చిలుక ఆనంద్, లంజపెల్లి సురేష్, చేరుకుపల్లి సంజీవ, కృష్ణయ్య, మంగపండ్ల మల్లేష్, బట్టు నాగరాజు, సురారపు సైదులు, రాపర్తి శంకర్, పోకల ఉపేందర్, కిట్టు, ముదిరాజ్ సంఘం నాయకులు తుటిపల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరగనివ్వం

## బాధితులకు అండగా ఉంటాం

## నెలకు ఒకసారి సివిల్ రైట్స్ డే నిర్వహించా

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :13 ( అన్వేషనేత్రం):**



సూర్యాపేట కలెక్టర్ పనితీరు భేష్జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం





కట్టుబడి ఉందని, బాధితులకు అన్ని వేళలా అండగా ఉంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులతో కలిసి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూముల సమస్యలు, దాడుల కేసులు, ఉద్యోగాలలో ఎస్సీ ,ఎస్టీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. వివిధ అంశాలపై సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలకై వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సబ్ ప్లాన్ నిధులు పక్కాగా వినియోగించాలని, నిధులు దారి మళ్లించవద్దని, ఒకవేళ దారి మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడైనా సబ్ ప్లాన్ నిధులు మిగిలిపోతే తిరిగి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రోడ్లు, ఇతర పనులు చేపట్టాలన్నారు. ఉద్యోగాలు, ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీలకు తప్పనిసరిగా ఆర్ఓఆర్ అమలు చేయాలని, ఈ విషయంలో అన్యాయం జరిగితే కమిషన్ ఊరుకోదని హెచ్చరించారు. ఎంపీ నిధులు నియోజకవర్గ అభివృద్ధి నిధులు, ఎస్ డి ఎఫ్ నిధులను రిజర్వేషన్ ప్రకారం కేటించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీల పై దాడులకు సంబంధించి కోర్టు కేసులు జాప్యం లేకుండా పరిష్కరించాలని , శిక్షల శాతాన్ని పెంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఎక్కువమంది ఎస్సీ, ఎస్టీలే పనిచేస్తున్నందున పారిశుధ్య కార్మికులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు.

**నెలకు ఒకసారి 'సివిల్ రైట్స్ డే'**

బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా ప్రతి నెల చివరి వారంలో తప్పనిసరిగా 'సివిల్ రైట్స్ డే' నిర్వహించాలని ఎస్పీకి సూచించారు. ఈ సమావేశాలకు స్థానిక ఎస్సై, తహసీల్దార్లతో పాటు శాఖాపరమైన అధికారులు తప్పక హాజరుకావాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**బాధితులకు ఇళ్లు, ఉపాధి అవకాశాలు**

ఎస్సీ, ఎస్టీ దౌర్జన్యాల నిరోధక చట్టం కింద నమోదు నమోదైన కేసుల్లోని బాధితులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి అవకాశాలను వెంటనే



కల్పించాలని అధికారులను కోరారు. 'భూభారతి' ద్వారా ఎస్సీ, ఎస్టీల భూసమస్యలు పరిష్కరించేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**కలెక్టర్, ఎస్పీల పనితీరుపై ప్రశంసలు**

సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ చేపట్టిన ప్రజెంటేషన్ విధానం బ్రహ్మాండంగా ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని, ప్రతి అంశంపై పూర్తి సమాచారంతో ప్రణాళికలు సిద్ధం చేశారని కొనియాడారు. అదేవిధంగా కేసుల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్పీ నరసింహ వినూత్నంగా ముందడుగు వేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్స్ లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, శంకర్ అదనప కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్ ఎస్సి డిడి లత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ " కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు....



హిందూ ముస్లింలు రెండు కళ్లు అని మాటల్లో కాదు.. చేతల్లో చూపించారు సోనియా గాంధీమైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది తెలంగాణలో అధికారంలోకి వస్తే మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ తొలగిస్తామని అమిత్ షా అన్నారు




తెలంగాణలో కాదు ముందు గుజరాత్ లో తొలగించి చూపించాలని ఆనాడు మేం సవాల్ విసిరాం మా ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్ పటిష్టంగా అమలు చేసింది మైనారిటీ యువత గ్రూప్ 1, గ్రూప్ 2 లలో ఉద్యోగాలు సాధించారు. మా ప్రభుత్వంలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించాం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో మైనారిటీ నుంచి సభ్యుడిగా నియమించాం కొందరు గ్రూప్స్ ఉద్యోగాలపై కోర్టుకు వెళ్లి ఆదుకోవాలని చూసినా.. సుప్రీం కోర్టు వరకు వెళ్లి ఉద్యోగ నియామకాలు పూర్తి చేశాం ఎవరూ అడగకపోయినా మైనారిటీలకు దక్కాల్సిన స్థానాన్ని వారికి కల్పించాం అజారుద్దీన్ ను మంత్రి పదవి ఇచ్చాం ... నిఖత్ జరీన్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం కల్పించాం.. రూ. 3 కోట్లు నగదు బహుమతి అందించాం మహమ్మద్ సిరాజుద్దీన్ కోసం నిబంధనలు సవరించి డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం నాకు హిందూ ముస్లింలు ఇద్దరూ సమానమే హిందూ ముస్లింలు నాకు రెండు కళ్లుమైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలి జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం నైపుణ్యం నేర్చుకోండి.. అది మీ జీవితాలను మారుస్తుంది మీ అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నా ా×= పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు బెంగాల్ గెలిచామని ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారు బెంగాల్ లో మమతా బెనర్జీ వదిలేశారెమో.. ఇక్కడ మా కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని నేను చెప్పా గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి... ఏ ఒక్క అర్హుడు ఓటు హక్కును కోల్పోకుండా చూడండి ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిగా మారి ఓటు హక్కును కాపాడాలి.




# కాంగ్రెస్ బలోపేతానికి బూత్ స్థాయి ఏజెంట్లే కీలకం




పనితీరుపై ప్రత్యేక దృష్టి.
ఓటర్ల జాబితాలో తప్పులు అడ్డుకోవాలి.
.ఓటర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి.
.పార్టీ ఓట్ల రక్షణకు అప్రమత్తంగా ఉండాలి.
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట






# కింగ్ కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్

ఛేజ్ మాస్టర్, రన్ మెషీన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన స్టార్ బ్యాటర్ అని అందరికీ తెలిసిన విషయమే. కానీ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, పంజాబ్ కింగ్స్ స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్ తన బ్యాక్‌యార్డ్ క్రికెట్ (పరదాల మధ్య సరదాగా ఆడే క్రికెట్) జట్టు కోసం టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీని ఓ బౌలర్‌గా సెలెక్ట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విరాట్ కోహ్లీని ప్రపంచమంతా గొప్ప బ్యాటర్‌గా భావిస్తుంటే.. మార్కస్ స్టోయినీస్ మాత్రం అతడిని బౌలర్‌గా ఎంచుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్టార్ స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో మార్కస్ స్టోయినీస్ ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. బ్యాక్‌యార్డ్ క్రికెట్లో విరాట్ కోహ్లీ వేసే పార్ట్-టైమ్ బౌలింగ్ అత్యంత విచిత్రంగా, బ్యాటర్లకు అర్థం కాని విధంగా ఉంటుందని స్టోయినీస్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ బౌలింగ్ స్టైల్ సాధారణంగా మిగతా బ్యాటర్లకు పెద్దగా పరిచయం ఉండదు కాబట్టి.. కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్‌గా ప్రత్యర్థులను బోల్తా కొట్టించగలడని స్టోయినీస్ సరదాగా వివరించాడు. విరాట్ కోహ్లీ తన కెరీర్ ప్రారంభంలో భారత్ తరఫున, ఐపీఎల్ లో ఆర్సీబీ తరఫున అప్పుడప్పుడు బౌలింగ్ చేసేవాడు. విరాట్ కోహ్లీ అంతర్జాతీయంగా టీ20ల్లో 4 వికెట్లు, వన్డేల్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో మాత్రం విరాట్ కోహ్లీకి వికెట్ దక్కలేదు. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4 వికెట్లు తీశాడు. 2016లో గుజరాత్ లయన్స్ జట్టుపై 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయడం కోహ్లీ బెస్ట్ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం. చివరగా విరాట్ కోహ్లీ భారత్ తరఫున 2023 వన్డే ప్రపంచ కప్ లో నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లో బౌలింగ్ చేశాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో డచ్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ను ఔట్ చేసి దాదాపు 9 ఏళ్ల తర్వాత వన్డేల్లో వికెట్ సాధించాడు. అంతేకాకుండా తన హోమ్ టీమ్ ఢిల్లీ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 3 వికెట్లు, లిస్ట్-ఏ క్రికెట్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేలు, ఐపీఎల్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. రాబోయే వెస్టిండీస్ తో స్వదేశంలో జరగబోయే వన్డే సిరీస్ లో విరాట్ కోహ్లీ తిరిగి భారత జట్టు తరఫున మైదానంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.

# వామప్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం..

## భారత్ 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపు

శ్రీలంక పర్యటన భారత్ ఘనంగా ప్రారంభించింది. రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా శ్రీలంక ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్సులతో 32 నాటౌట్) అద్వితీయమైన బ్యాటింగ్‌తో చిరస్మరణీయమైన విజయాన్ని అందుకుంది. 207 పరుగుల లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ నిర్ణీత 45 ఓవర్లలో 4 వికెట్లకు 214 పరుగులు చేసి గెలుపొందింది. యశస్వి జైస్వాల్(46 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 61 రిటైర్డ్ హర్ట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. శుభ్‌మన్ గిల్(54 బంతుల్లో 7 ఫోర్లతో 44), మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్సులతో 32 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కేశర నువాంత(2/57) రెండు వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, రమేష్ మెండీస్ తలో వికెట్ తీసారు. భారత్ విజయానికి ఆఖరి 6 బంతుల్లో 16 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు సరాన్ష్ జైన్ ఉండటంతో విజయం కష్టమేనని అంతా అనుకున్నారు. కానీ సిరాజ్ అనూహ్యంగా హ్యాట్రిక్ సిక్సులు బాది విజయాన్ని అందించాడు. శ్రీలంక ఎలెవన్ ప్రధాన బౌలర్ కేశర నువాంత్ వేసిన ఆఖరి ఓవర్‌లో వరుసగా మూడు బంతులను సిక్సులు బాది భారత్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయం భారత్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ మూడు రోజుల వామప్ మ్యాచ్ ద్వారా భారత ఆటగాళ్లకు కావాల్సిన ప్రాక్టీస్ లభించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. అనంతర భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 90 ఓవర్లలో 6 వికెట్లకు 357 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. శ్రీలంక ఎలెవన్ రెండో ఇన్నింగ్స్‌లో 45 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. నిషాన్ ఫెర్నాండో(73 బంతుల్లో 10 ఫోర్లతో 63), నిపున్ ధనంజయ(56 బంతుల్లో 5 ఫోర్లతో 46), అంజల బండార(48 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# ఇంద్రపుత్రగా కిరణ్ అబ్బవరం



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఇటీవల ఆయన నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న కిరణ్.. మరోవైపు భారీ స్థాయిలో తెరకెక్కనున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కిరణ్ అబ్బవరం ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ భాగస్వామ్యంతో ఓ భారీ బ్జడెట్ మైథలాజికల్ సినిమాలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'ఇంద్రపుత్ర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆసక్తిని పెంచింది. పేరు చూస్తేనే ఇది పురాణ, ఇతిహాస నేపథ్యంతో రూపొందనున్న భారీ చిత్రమనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమాతో శ్రీకాంత్ పుప్పాల దర్శకుడిగా  పరిచయం కానున్నారు. ఆయన గతంలో 'కాంతార చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ అనుభవాన్ని ఇప్పుడు తన తొలి దర్శకత్వ చిత్రానికి ఉపయోగించుకోనున్నారు. భారీ విజువల్స్, పురాణ నేపథ్యం, విభిన్నమైన కథాంశంతో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. 'ఇంద్రపుత్ర' రెగ్యులర్ షూటింగ్‌ను అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌ను పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు.ఈ సినిమా కేవలం ఒక కథతో ముగిసిపోయే ప్రాజెక్ట్ కాదని తెలుస్తోంది. మేకర్స్ రూపొందించనున్న మైథలాజికల్ యూనివర్స్‌లో 'ఇంద్రపుత్ర' మొదటి అధ్యాయంగా ఉండబోతున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా తర్వాత ఇదే ప్రపంచంలో మరిన్ని కథలు, పాత్రలతో సినిమాలు తెరకెక్కించే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్‌తో కలిసి నిర్మాణ బృందం భారీ స్థాయిలో రూపొందిస్తోంది. కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ప్రస్తుతం కథ, ప్రీ-ప్రొడక్షన్ పనులను పూర్తి చేసే దిశగా చిత్ర బృందం ముందుకు సాగుతోంది.

# వారణాసి హన్మంతుడిగా రామ్‌చరణ్ ?

దర్శకధీరుడు రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించిన తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన మల్టీస్టారర్ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మహేశ్‌బాబు కెరీర్‌లో 29వ చిత్రంగా రూపొందుతున్న 'వారణాసి'లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# అభిమానికి చిరంజీవి అభినందనలు

మెగాస్టార్ చిరంజీవికి తన అభిమానులంటే ఎంతటి ప్రేమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అభిమానులనే తన కుటుంబంగా భావించే ఆయన.. అవకాశం వచ్చిన ప్రతిసారీ వారి పట్ల తనకున్న ఆప్యాయతను చాటుకుంటూనే ఉంటారు. తాజాగా 'మెగా 158' షూటింగ్ సెట్స్‌లో జరిగిన ఓ అరుదైన, హృదయాన్ని హత్తుకునే సంఘటన ఇప్పుడు సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మెగా 158' షూటింగ్ సమయంలో కెమెరా విభాగంలో పనిచేస్తున్న నివాస్ అనే టెక్నీషియన్ మెగాస్టార్ చిరంజీవి దృష్టిని ఆకర్షించాడు. ఆయన పనితీరును గమనించిన చిరంజీవి.. నివాస్‌తో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా అతడి వ్యక్తిగత విషయాలను అడిగి తెలుసుకున్నారు. అప్పుడు నివాస్ తాను రామ్  చరణ్‌కు వీరాభిమానినని చెప్పడంతో పాటు.. చరణ్‌పై ఉన్న అభిమానంతో తన కుమారుడికి 'జస్వంత్ రామ్ చరణ్' అనే పేరు పెట్టినట్లు చిరంజీవికి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ ఎంతో సంతోషించడమే కాకుండా.. తన కుటుంబంపై ఓ సాధారణ టెక్నీషియన్ చూపిస్తున్న అభిమానానికి భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండా చిరంజీవి నివాస్ కుటుంబాన్ని తన ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ఆహ్వానం ఆ కుటుంబానికి ఊహించని ఆనందాన్ని కలిగించింది. చిరంజీవి ఆహ్వానం మేరకు నివాస్ తన కుటుంబంతో కలిసి ఆయన ఇంటికి వెళ్లారు. అక్కడ వారికి మరో మధురమైన సర్‌ప్రైజ్ ఎదురైంది. మెగాస్టార్‌తో పాటు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూడా నివాస్ కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434